## మొదటి పేజి తరువాయి

# వైఎస్ షర్మిల ఆరోగ్య పరిస్థితిపై మంత్రి నారా లోకేశ్ స్పందన

అమరావతి: ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల త్వరగా కోలుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆకాంక్షించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై లోకేశ్ స్పందిస్తూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు. షర్మిల వేగంగా కోలుకుంటున్నారని తెలిసి సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. "షర్మిల గారూ, మీరు త్వరగా కోలుకుంటున్నారని తెలిసి సంతోషంగా ఉంది. మీరు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని కోరుకుంటున్నాను. జాగ్రత్తలు తీసుకోండి" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ మేరకు షర్మిల చేసిన ట్వీట్‌ను ఆయన రీపోస్ట్ చేశారు. ఇటీవల వైఎస్ షర్మిల పొత్తికడుపు సంబంధిత సమస్యతో శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ విషయాన్ని ఆమె స్వయంగా వెల్లడించారు. "అవసరమైన ఉదర శస్త్రచికిత్స నుంచి నేను బాగా కోలుకుంటున్నానని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. మీ అందరి ప్రార్థనలకు, మద్దతుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌పైనే నారా లోకేశ్ స్పందించి, ఆమెకు ఆరోగ్య పరామర్శ తెలియజేశారు.

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ...

క్యూలైన్లు బయటకు విస్తరించి శిలాతోరణం వరకు బారులు తీరిన పరిస్థితి నెలకొంది. ఆదివారం కావడంతో రద్దీ మరింత పెరిగింది. టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులు శ్రీవారిని దర్శించుకోవడానికి సుమారు 20 నుంచి 24 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి తమ యాత్రను ప్రణాళిక చేసుకోవాలని సూచిస్తున్నారు. నిన్న శనివారం (జులై 25) ఒక్కరోజే 84,488 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 37,061 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తుల కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.78 కోట్లు వచ్చినట్టు టీటీడీ తెలిపింది. అదేవిధంగా, నిన్న 4.28 లక్షల లడ్డూలు విక్రయించగా, 2.74 లక్షల మందికి అన్నప్రసాదాన్ని అందించారు. వైద్య శిబిరాల్లో 3,789 మందికి చికిత్స అందించారు.

## తెలంగాణ అభివృద్ధిలో గేమ్ చేంజర్ కాబోతున్న బుల్లెట్ ట్రైన్లు

2047 వరకు అభివృద్ధి చెందిన దేశంగా రూపొందించడమే లక్ష్యంగా కేంద్రం పని చేస్తుందని వివరించారు. ప్రయాణికుల రద్దీ సమయాల్లో ఇక్కడి నుంచి అదనపు రైళ్లు నడుపుతామని అన్నారు. ఇది ఓ చారిత్రాత్మక ఘట్టం అని అభివర్ణించారు. రెండేళ్లలో ఈ స్టేషన్ నిర్మించి స్వామి వారి సన్నిధిలో భక్తులకు అంకితం చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ నుంచి కేవలం రూ.20తో ఇక్కడికి రావచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ప్రస్తుతం రైళ్లు డీజిల్‌తో నడుస్తున్నాయని తెలిపారు. త్వరలో ఈ లైన్‌ను రూ.300 కోట్లతో విద్యుద్దీకరిస్తామని ప్రకటించారు. ఈ రైల్వేస్టేషన్ నుంచి దేవాలయం వరకు షటిల్ సర్వీస్ బస్సులు నడపాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ రైల్వేస్టేషన్ వల్ల ఈ ప్రాంతంలోని ప్రజలకు ఎంతో ఉపయోగం అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఏడాది డిసెంబర్ 31 తేదీలోపు సిరిసిల్లకు రైలు సర్వీస్ ప్రారంభిస్తామని ప్రకటించారు. వచ్చే ఏడాది వేములవాడ.. అలాగే 2029లోపు కొత్తపల్లి వరకు ఈ రైల్వే లైన్ పనులు పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు.హైదరాబాద్ నుంచి యదాద్రి వరకు రూ.500 కోట్లతో ఎంఎంటీఎస్ రైలు పనులు జరగనున్నాయని వివరించారు. అందుకోసం త్వరగా భూసేకరణ చేసి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన సూచించారు. రూ.3,500 కోట్లతో పాండురంగాపురం, భద్రాచలం పనులు పూర్తి చేయబోతున్నామని తెలిపారు. తెలంగాణలో ఏకకాలంలో 40 రైల్వేస్టేషన్లను కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని వివరించారు. ఇప్పటికే ఐదు వందేభారత్ ట్రైన్లను తెలంగాణకు ఇచ్చామని గుర్తు చేశారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని.. దీనిని వచ్చే ఏడాది ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

# విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం

అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని బీజేపీ ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. విద్యార్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్, ఆప్ విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నం చేస్తున్నాయని ఎంపీ డీకే అరుణ అన్నారు. నీట్ పరీక్ష పేరుతో కొందరు ఉద్దేశపూర్వకంగా దేశంలో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. గతంలో ఎన్నడూ పేపర్ లీక్ జరగనట్లు ఇప్పుడు వ్యవహరిస్తూ రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేందుకు కుట్రపూరితంగా ఈ అంశాన్ని రాజకీయ రంగంలోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. దేశాన్ని అస్థిరపరిచే లక్ష్యంతోనే ఈ ప్రచారం సాగుతోందని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ.. 'కేంద్రం తలుచుకుంటే రేవంత్ ఒక్కరోజు సీఎం కుర్చీలో ఉండరు. కాంగ్రెస్ రెండున్నరేళ్ల అవినీతి చిట్టా మా దగ్గర ఉంది. అమాయక విద్యార్థులను రెచ్చగొట్టి పబ్బం గడపటం రాహుల్‌కు అలవాటు. కేంద్రం సహకారం లేకుండా.. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క అడుగు ముందుకు వేయలేదు. విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రధాని నిర్ణయం తీసుకున్నారు. ఊళ్లో పెళ్లికి కుక్కల హడావిడిలా రేవంత్ వ్యవహారశైలి ఉంది. జంతర్ మంతర్ దగ్గర ఏం జరిగిందో.. ఎవరు చేయించారో తెలుసు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రూప్-1 ప్రశ్నాపత్రం లీకైనప్పుడు అప్పటి బాధ్యులు ఎందుకు రాజీనామా చేయలేదు. గతంలో జరిగిన పేపర్ లీకేజీల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు. అమాయక విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనం పొందడం కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి అలవాటైంది. నల్ల దుస్తులు ధరించి గేట్ల ముందు నిలబడటం తప్ప రాహుల్ గాంధీ దేశానికి, విద్యార్థులకు చేసిన మేలు ఏమిటి' అని అన్నారు.

# రాజకీయాలు అవినీతిమయం అయ్యాయి- ఇకపై నేను ఎన్నికల్లో పోటీ చేయను": సిద్ధరామయ్య

పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలోనే ఎన్నికలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు సిద్ధరామయ్య వివరించారు. మాండ్య జిల్లా కేఆర్ పేటలో శనివారం జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో సిద్దరామయ్య ఈ వ్యాఖ్యలు చేయగా, ఆ తర్వాత తన నిర్ణయాన్ని వివరిస్తూ ఎక్స్‌లో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు.

### 'ఆ సంతృప్తి నాకు ఉంది'

కాగా, కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు సిద్ధరామయ్య మే 28న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. అనంతరం డీ.కే. శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. అయితే, రాజీనామా అనంతరం కాంగ్రెస్ అధిష్ఠానం ఆఫర్ చేసిన రాజ్యసభ సీటును తాను సున్నితంగా తిరస్కరించానని సిద్ధరామయ్య చెప్పారు. తాను 1978లో తాలూకా బోర్డు సభ్యుడిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించానని, విజయాలు, ఓటములు రెండింటినీ చూశానని పేర్కొన్నారు. కానీ, తాను నమ్మిన సూత్రాలకు విరుద్ధంగా ఎప్పుడూ ప్రవర్తించకపోవడం, అంతరాత్మకు ద్రోహం చేయకపోవడం అనే సంతృప్తి ఉందని తెలిపారు. ఇదిలా ఉండగా, కొన్ని నెలల క్రితం సిద్ధరామయ్య స్వచ్ఛందంగా కర్ణాటక సీఎం పదవి నుంచి వైదొలిగారు. అనంతరం ఆయన్ను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యుడిగా నియమిస్తున్నట్లు పార్టీ ప్రకటించింది. ప్రస్తుతం డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

### మంత్రివర్గ విస్తరణ- దిల్లీకి సీఎం

ఇదిలా ఉండగా, రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు సమయం ఆసన్నమవుతున్న వేళ ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సోమవారం దిల్లీకి బయలుదేరనున్నారు. అక్కడ పార్టీ పెద్దలతో సమావేశమై మంత్రివర్గ విస్తరణకు పచ్చజెండా ఊపే అవకాశం ఉంది. కర్ణాటక భవన్‌లో కేంద్ర మంత్రులు, కర్ణాటకకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలతో సమావేశం కానున్నారు. అనంతరం, పెండింగ్‌లో ఉన్న మంత్రివర్గ విస్తరణకు అనుమతి కోరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై రాహుల్ గాంధీతో చర్చించే అవకాశం ఉందని వర్గాలు తెలిపాయి. అయితే, మంత్రి పదవి కోసం కొంతమంది ఎమ్మెల్యేలు చివరి నిమిషంలో లాబీయింగ్ చేయడానికి ప్రణాళికలు రచిస్తున్నారని సమాచారం. ఇందుకోసం దిల్లీకి పయనమయినట్లు సమాచారం. కాగా, గత వారం, నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీకి సంబంధించి రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన ఆందోళన కారణంగా, ముఖ్యమంత్రి డీకే, మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య, కేపీసీసీ అధ్యక్షుడు బీకే హరిప్రసాద్ మంత్రివర్గ విస్తరణపై చర్చించలేకపోయారు. ఇప్పుడు నీట్ పోరాటం ముగిసింది కాబట్టి, రాహుల్ గాంధీతో కలిసి మంత్రివర్గ విస్తరణకు అనుమతి పొంది, మంత్రుల జాబితాను ఖరారు చేసే అవకాశం ఉందని వర్గాలు చెబుతున్నాయి. మంత్రివర్గ విస్తరణ ఏ క్షణంలోనైనా జరగవచ్చని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇప్పటికే స్పష్టం చేశారు.

## పాస్టెల్ రంగులు, మినిమలిస్టిక్ డిజైన్లతో యువత కోసం ప్రత్యేక క్రాకరీ తయారీ- ఒడీఓపీ పథకంతో ప్రపంచ మార్కెట్లలోనూ ఉత్పత్తులకు పెరుగుతున్న ఆదరణ

ఒకప్పుడు సంప్రదాయ పూల డిజైన్లతో మాత్రమే గుర్తింపు పొందిన ఖుర్జా సిరామిక్ పాత్రలు ఇప్పుడు పూర్తిగా కొత్త రూపంలో దర్శనమిస్తున్నాయి. 600 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ మట్టి కళను ఆధునిక అభిరుచులకు అనుగుణంగా మార్చుతూ స్థానిక యువ పారిశ్రామికవేత్తలు కొత్త తరహా క్రాకరీని తయారు చేస్తున్నారు. పాస్టెల్ రంగులు, మినిమలిస్టిక్ డిజైన్లు, జ్యామితీయ ఆకృతులతో రూపొందిస్తున్న కప్పులు, మగ్గులు, ప్లేట్లు, బౌల్స్ యువతను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ఖుర్జా సిరామిక్ పాత్రల గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం.

600 ఏళ్ల చరిత్రకు ఆధునిక హంగులు

ఉత్తర్‌ప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో ఉన్న ఖుర్జా పట్టణం సిరామిక్ పాత్రల తయారీకి దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ఈ కళకు సుమారు 1415వ శతాబ్దం నుంచి చరిత్ర ఉందని చెబుతారు. ఆ కాలంలో ఈజిప్ట్, సిరియా, ముల్తాన్ ప్రాంతాల నుంచి వచ్చిన కుమ్మరులు మధ్య ఆసియా, పర్షియన్ సాంకేతికతలను భారతీయ కళాశైలితో మేళవించి ఈ ప్రత్యేక సిరామిక్ సంప్రదాయానికి శ్రీకారం చుట్టినట్లు చరిత్రకారులు పేర్కొంటున్నారు.

యువత అభిరుచులకు తగ్గ డిజైన్లు

ప్రస్తుతం ఖుర్జాలో సుమారు 800 నుంచి 1,000 వరకు చిన్న, మధ్యతరహా, పెద్ద సిరామిక్ తయారీ యూనిట్లు పనిచేస్తున్నాయి. కొత్త తరం పారిశ్రామికవేత్తలు మార్కెట్‌లో వస్తున్న మార్పులను గుర్తించి

## మొదటి పేజి తరువాయి

# గొడ్డలి పార్టీ ట్రాప్‌లో పడొద్దు

బూత్ కన్వీనర్లు, పార్టీ కమిటీలు, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, కష్టంతో కాకుండా ఇష్టంతో పని చేస్తూ ప్రజలు, కార్యకర్తలతో ఎప్పుడూ సన్నిహితంగా ఉండాలని సూచించారు. 'అనుచరులు కాదు.. పార్టీకి నాయకులు కావాలి' అని చంద్రబాబు స్పష్టం చేశారు. సమస్యలకు పరిష్కారం చూపే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునేలా వ్యవహరించాలని నేతలకు సూచించారు. ఎన్నికల సమయంలో హామీలతో ఇంటింటికి వెళ్లినట్లే, ఇప్పుడు కూడా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలు, సంక్షేమ పథకాల గురించి వివరించాలని చెప్పారు. ప్రజలకు ఏవైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేస్తూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ శ్రేణులంతా అవుట్‌రీచ్ కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందనే



నమ్మకం ఉన్నప్పటికీ, ఏమరుపాటు వద్దని, ప్రజలకు నచ్చని పనులకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. యువత సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, 'గొడ్డలి పార్టీ' విధానాల వల్ల యువత ఎలా నష్టపోయిందనే అంశాలను కూడా వివరించాలని సూచించారు. కేవలం డబ్బుతో ప్రజల ఆదరణ పొందలేమని, ప్రజల మధ్య నిరంతరం ఉంటూ ప్రత్యర్థి పార్టీ విధానాలను ఎండగట్టాలని అన్నారు. గొడ్డలి పార్టీ ఇప్పటికీ సమాజంలో విభేదాలు సృష్టించే ప్రయత్నం చేస్తోందని విమర్శించిన చంద్రబాబు, ప్రజలతో నిరంతరం మమేకమైతే అలాంటి కుట్రలను సమర్థంగా తిప్పికొట్టవచ్చని పేర్కొన్నారు. అగ్రస్థాయి నాయకుల నుంచి క్షేత్రస్థాయి కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ ప్రజల్లో ఉండటాన్ని బాధ్యతగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# అంతర్జాతీయ మడ అడవుల దినోత్సవం.. ఎక్స్ వేదికగా ఏపీ డిప్యూటీ సీఎంవో పోస్ట్..

## మొదటి పేజి తరువాయి

అసాధారణ పర్యావరణ మార్పుల నుంచి తీర ప్రాంత ప్రజలను అవి కాపాడతాయని పేర్కొంది. తుపానులు, పెనుగాలుల ఉధృతి, సముద్ర కోత వంటి తీవ్రమైన పరిస్థితుల నుంచి రక్షిస్తాయని తెలిపింది. మడ అడవుల పర్యావరణ వ్యవస్థ పరిరక్షణ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా వాటి ప్రాధాన్యం, ఆవశ్యకతపై ఎక్స్ వేదికగా ఏపీ డిప్యూటీ సీఎంవో కార్యాలయం పోస్టు పెట్టింది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 7,000 ఎకరాల మడ అడవులను పునరుద్ధరించి, అభివృద్ధి చేసినట్లు వెల్లడించింది.

### డిప్యూటీ సీఎంవో ఎక్స్ పోస్టు..

'మానవాళికి ప్రకృతి ప్రసాదించిన గొప్ప వరాలలో మడ అడవులు ఒకటి. అవి ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరానికి సంరక్షకులు. రాష్ట్రంలో 1,053 కిలోమీటర్ల మేర సముద్ర తీర ప్రాంతం వెంబడి అసాధారణ పర్యావరణ పరిస్థితుల నుంచి రక్షిస్తున్నాయి. ముఖ్యంగా తుపానులు, పెనుగాలుల ఉధృతి, సముద్ర కోత, తీవ్రమైన వాతావరణ మార్పుల నుంచి తీరప్రాంత ప్రజల జీవనాధారాలను కాపాడుతూ మనకు మొదటి రక్షణ కవచంగా పనిచేస్తాయి. ఇవి గొప్ప సముద్ర జీవ వైవిధ్యాన్ని పోషిస్తాయి. మన తీరప్రాంత సమాజాలకు జీవనాధారాన్ని అందిస్తాయి. మడ అడవులను రక్షించడమంటే కేవలం అడవులను సంరక్షించడం మాత్రమే కాదు.. అది ప్రాణాలను కాపాడటం, పర్యావరణ భద్రతను బలోపేతం చేయడం, జీవనాధారాలను సురక్షితం చేయడం. ఆంధ్రప్రదేశ్ మహా హరిత గోడ ద్వారా మడ అడవుల సంరక్షణపై మా నిబద్ధత ఆచరణలో ప్రతిఫలిస్తోంది. గత రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 7,000 ఎకరాల మడ అడవులను పునరుద్ధరించి, అభివృద్ధి చేశాం. వాతావరణ మార్పుల నుంచి ఏపీకి సహజ రక్షణ కవచాన్ని బలోపేతం చేయడానికి, మన తీరప్రాంత సమాజాలను కాపాడటానికి మా సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తాం. 2026-27 సంవత్సరంలో మరో 4,000 ఎకరాలను



పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మనల్ని రక్షించే అడవులను మనం కాపాడుకుందాం. పునరుద్ధరించిన ప్రతి మడ అడవి మన తీరప్రాంతాన్ని బలోపేతం చేస్తుంది. సంరక్షించబడిన ప్రతి మడ అడవి ప్రాణాలను, జీవనోపాధులను, భవిష్యత్తును సురక్షితం చేస్తుంది' అని ఎక్స్‌లో పోస్టు పెట్టింది.

# రక్షణ ఉత్పత్తులు, ఎగుమతుల్లో కొత్త శిఖరాలకు భారత్

## మొదటి పేజి తరువాయి

కార్గిల్ విజయ్ దివస్ దేశానికే గర్వకారణమని పేర్కొన్నారు. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనూ సాయుధ దళాలు ప్రదర్శించిన అసాధారణ ధైర్యసాహసాలను కార్గిల్ విజయ్ దివస్ అందరికీ గుర్తుచేస్తుందని అన్నారు. ఆదివారం ప్రసారమైన 136వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో మోదీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "నేడు రక్షణ ఉత్పత్తులు, ఎగుమతులు, మిత్ర దేశాలతో రాజకీయ సహకారం ఇలా ఏ రంగంలోనైనా భారత్ నిరంతరం కొత్త శిఖరాలను చేరుకుంటోంది. జులై ప్రారంభంలో నేను ఇండోనేసియాలో పర్యటించాను. అప్పుడు బ్రహ్మోస్, అస్త్రా క్షిపణుల కోసం ఇండోనేసియాతో ఒక కీలక ఒప్పందం కుదిరింది. భారత్ బ్రహ్మోస్, అస్త్రా క్షిపణులను ఇండోనేసియాకు భారత్ సరఫరా చేస్తుంది. దేశ రక్షణ పరికరాలు, సాంకేతికతపై ప్రపంచానికి విశ్వాసం పెరుగుతోంది. "

**- నరేంద్ర మోదీ, భారత ప్రధాని**

ఈ నెల (జులై)లో డీఆర్‌డీఓ పినాకా దీర్ఘశ్రేణి గైడెడ్ రాకెట్‌ను విజయవంతంగా పరీక్షించిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఈ విజయం వెనుక భారత శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల సమష్టి కృషి ఉందని అభిప్రాయపడ్డారు. కేవలం రెండు- మూడు రోజుల క్రితమే డీఆర్‌డీఓ కుశ క్షిపణిని కూడా సక్సెస్‌ఫుల్‌గా పరీక్షించిందని తెలిపారు. కొన్ని రోజుల క్రితం ఐఎన్ఎస్ మహేంద్రగిరిని భారత నౌకాదళంలోకి ప్రవేశపెట్టారని హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆధునిక యుద్ధనౌకను



దేశంలోనే రూపకల్పన చేసి నిర్మించారని పేర్కొన్నారు. ఈ యుద్ధనౌక తయారీలో 75 శాతానికి పైగా స్వదేశీ పరికరాలను ఉపయోగించారని, ఇది పెరుగుతున్న 'ఆత్మనిర్భర్ భారత్' బలానికి ప్రతీక అని అభివర్ణించారు.

### 'యువ ఆవిష్కర్తలు దూసుకెళ్తున్నారు'

"జులై 18న దేశ తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-1'ను శ్రీహరికోటలో విజయవంతంగా ప్రయోగించడంతో భారత్‌లోని ప్రతి పౌరుడు గర్వంతో ఉప్పొంగిపోయాడు. దేశ అంతరిక్ష రంగంలోని ఈ చరిత్రాత్మక ఘట్టానికి ప్రతి ఒక్కరూ సాక్షులుగా నిలిచారు. ప్రైవేట్ సంస్థ అభివృద్ధి చేసిన భారతదేశపు మొట్టమొదటి రాకెట్ ఇది. ఒకప్పుడు ఊహకు కూడా అందని దానిని మన యువ ఆవిష్కర్తలు నిజం చేసి చూపించారు. యువ ఆవిష్కర్తలు అద్భుతమైన నైపుణ్యం, ప్యాషన్‌ను కనబర్చారు" అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

కామన్వెల్త్ గేమ్స్‌లో భారత అథ్లెట్లు పతకాలు సాధించాలి : మోదీ

ఈ ఏడాది జులై 4న ప్రారంభించిన దేశవ్యాప్త 'క్యాచ్ ది రెయిన్' ప్రచారం గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో వర్షపు నీటి సేకరణ, భూగర్భ జలాల పునరుజ్జీవనం, సంప్రదాయ జలాశయాల పునరుద్ధరణ, పెద్ద ఎత్తున మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. అలాగే గ్లాస్గోలో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్‌లో భారత అథ్లెట్స్ అద్భుతమైన ప్రదర్శన చేసి మెడల్స్ సాధించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు పతకాలు గెలిచి దేశానికి గర్వకారణంగా నిలవాలని కోరారు.

### 'పీవీ సింధు, టీమ్ఇండియా మహిళల క్రికెట్ జట్టుకు అభినందనలు'

జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టైటిల్ గెలిచిన తొలి భారతీయురాలిగా నిలిచిన పీవీ సింధును మోదీ అభినందించారు. లండన్‌లోని లార్డ్స్‌లో చారిత్రక తొలి టెస్ట్ విజయాన్ని నమోదు చేసిన టీమ్ఇండియా మహిళల క్రికెట్ జట్టునూ ప్రశంసించారు. స్థానికంగా లభించే సహజ మట్టితో చేసిన విగ్రహాలను పూజించి గణేశ్ చతుర్థిని ఆనందంగా జరుపుకోవాలని దేశ పౌరులకు మోదీ పిలుపునిచ్చారు. ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవమని, ఈ సందర్భంగా నేత కార్మికులకు ప్రజలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది ఆగస్టు 15న ప్రతి ఇంటిలో జాతీయ జెండాను సగర్వంగా ఎగరవేయడం ద్వారా 'హర్ ఘర్ ' ప్రచారంలో పాల్గొనాలని కోరారు.

# ఏపీకి మరో భారీ పెట్టుబడి - రూ.1,250 కోట్లతో అయస్కాంతాల తయారీ పరిశ్రమ

## మొదటి పేజి తరువాయి



ప్రస్తుతం దేశంలో ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ పరిశ్రమలు వేగంగా విస్తరిస్తున్నాయి. ఈ పరిశ్రమలకు అవసరమైన నియోడైమియం ఐరన్ బోరాన్ అయస్కాంతాలను ఇప్పటి వరకు పూర్తిగా విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటున్నారు. దీనివల్ల విదేశీ మారకద్రవ్యం భారీగా ఖర్చవుతోంది. ఈ సమస్యకు చెక్ పెడుతూ ఎన్ఏఎన్ గ్రీన్‌మెంట్ సంస్థ మేనకూరులో ఈ అయస్కాంతాల తయారీకి శ్రీకారం చుట్టింది. అత్యుత్తమ జపాన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. ఈ తయారీకి అవసరమైన కీలకమైన ఖనిజ సంపద మన రాష్ట్రంలోనే పుష్కలంగా అందుబాటులో ఉండటం మరో సానుకూల అంశం. కూటమి ప్రభుత్వ కృషితో ఏపీకి క్యూ : రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కూటమి ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తోంది. ప్రభుత్వ పారిశ్రామిక అనుకూల విధానాల ఫలితంగా రాష్ట్రంలో ఎలక్ట్రానిక్, సెమీకండక్టర్, పీసీబీ తయారీ పరిశ్రమలు భారీగా ఏర్పాటు అవుతున్నాయి. ఈ పారిశ్రామిక అనుకూల వాతావరణంలో భాగంగానే ఎన్ఏఎన్ గ్రీన్‌మెంట్ సంస్థ ఈ భారీ పెట్టుబడికి ముందుకొచ్చింది. నిజానికి ఈ సంస్థ ఇప్పటికే మేనకూరు పారిశ్రామికవాడ కేంద్రంగా లిథియం అయాన్ బ్యాటరీల తయారీ పరిశ్రమను ఏర్పాటు చేస్తోంది. ఇప్పుడు ఆ ప్రాజెక్టుకు అనుబంధంగానే ఈ నూతన అయస్కాంతాల తయారీ కేంద్రాన్ని కూడా నెలకొల్పాలని నిర్ణయించింది. 25 ఎకరాల కేటాయింపు : ఈ భారీ ప్రాజెక్టు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోంది. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ) ద్వారా మేనకూరు పారిశ్రామిక వాడలో 25 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం ఇప్పటికే కేటాయించింది. ఈ ప్రాజెక్టును దశలవారీగా విస్తరించనున్నారు. మొదటి దశలో ఏడాదికి 1,200 టన్నుల అయస్కాంతాలను ఉత్పత్తి చేసే సామర్థ్యంతో ఈ పరిశ్రమను ప్రారంభిస్తారు. భవిష్యత్తులో ఈ ఉత్పాదక సామర్థ్యాన్ని 10 వేల టన్నులకు పెంచే దిశగా యాజమాన్యం ప్రణాళికలు సిద్ధం చేసింది. స్థానికులకు ఉపాధి అవకాశాలు : ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు భారీగా మెరుగుపడనున్నాయి. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 500 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. పరోక్షంగా మరికొంత మందికి ఉపాధి దొరకనుంది. పరిశ్రమల ఏర్పాటుతో అనుబంధ రంగాలు సైతం అభివృద్ధి చెందుతాయి. మొత్తానికి తిరుపతి జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందడానికి ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది.

# కొమురవెల్లి మల్లన్న చెంతకు రైలు కూత...

## మొదటి పేజి తరువాయి

మాత్రమే రాజకీయాలు చేయాలని, ఎన్నికలు ముగిసిన తర్వాత దేశ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలన్నదే బీజేపీ లక్ష్యమని బండి సంజయ్ పేర్కొన్నారు. మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. రాబోయే రోజుల్లో రైల్వే సౌకర్యాల విస్తరణతో పాటు రహదారుల నిర్మాణాన్ని కూడా మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. కొమురవెల్లి ప్రాంతానికి రైల్వే సౌకర్యం అందుబాటులోకి రావడంతో భక్తులకు మాత్రమే కాకుండా స్థానిక ప్రజలకు కూడా ఎంతో ప్రయోజనం కలగనుంది.చెర్యాల, మద్దూరు, ధూల్మిట్ట మండలాల ప్రజలకు రైలు ప్రయాణం అందుబాటులోకి రావడం వల్ల హైదరాబాద్, సికింద్రాబాద్, కరీంనగర్ తదితర ప్రాంతాలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ఇప్పటివరకు కొమురవెల్లి మల్లన్న ఆలయానికి వచ్చే భక్తులు ప్రధానంగా బస్సులు, కార్లు, ఇతర ప్రైవేటు వాహనాలపైనే ఆధారపడేవారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల నుంచి ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో భక్తులు కొమురవెల్లి పుణ్యక్షేత్రాన్ని సందర్శిస్తుంటారు. అయితే రోడ్డు మార్గంలో ప్రయాణించే సమయంలో ట్రాఫిక్, వాహనాల కొరత, వేచి ఉండాల్సిన పరిస్థితులు వంటి సమస్యలు ఎదురయ్యేవి.రాజీవ్ హైవే నుంచి కొమురవెల్లి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రధాన రహదారి నుంచి ఆలయ ప్రాంతానికి చేరుకోవడానికి భక్తులు అదనపు ప్రయాణం చేయాల్సి వచ్చేది. తిరుగు ప్రయాణంలో కూడా ప్రధాన రహదారిపై బస్సుల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితులు తరచుగా ఉండేవి. ముఖ్యంగా మల్లన్న జాతర, శివరాత్రి, ఇతర పర్వదినాల్లో భక్తుల రద్దీ భారీగా పెరగడంతో రోడ్డు ప్రయాణం మరింత కష్టతరంగా మారేది. హైదరాబాద్ నుంచి కొమురవెల్లికి సుమారు 110 కిలోమీటర్ల మేర రోడ్డు ప్రయాణం చేయాల్సి వచ్చేది. కరీంనగర్ నుంచి సుమారు 90 కిలోమీటర్ల రహదారి ప్రయాణం అవసరమయ్యేది. చాలామంది ప్రయాణికులు తమ గమ్యస్థానానికి చేరుకునేందుకు రెండు లేదా మూడు వేర్వేరు వాహనాలను మార్చాల్సిన పరిస్థితి ఉండేది. దీంతో ప్రయాణ సమయం పెరగడంతో పాటు రవాణా ఖర్చులు కూడా అధికమయ్యేవి.కొత్త రైల్వే స్టేషన్ అందుబాటులోకి రావడంతో ఈ పరిస్థితిలో గణనీయమైన మార్పు వస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రైలు ద్వారా కొమురవెల్లికి చేరుకుని మల్లన్న స్వామిని దర్శించుకోవడం భక్తులకు మరింత సౌకర్యవంతంగా మారనుంది. వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలతో వచ్చే కుటుంబాలు, దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఈ రైల్వే సౌకర్యం ఎంతో ఉపయోగపడనుంది. ప్రతిరోజూ ఈ ప్రాంతంలో విద్యార్థులు, చిన్నతరహా వ్యాపారులు, ఉద్యోగులు, ఇతర అవసరాల కోసం ప్రయాణించే వారి సంఖ్య కూడా గణనీయంగానే ఉంటుంది. సుమారు 100 నుంచి 200 మంది వరకు వివిధ అవసరాల కోసం రాకపోకలు సాగిస్తుంటారని స్థానికులు చెబుతున్నారు. వీరికి కూడా రైల్వే స్టేషన్ అందుబాటులోకి రావడం వల్ల ప్రయాణ సమయం, ఖర్చు తగ్గే అవకాశం ఏర్పడింది. హైదరాబాద్ నుంచి ఆర్టీసీ బస్సులు లేదా ప్రైవేటు వాహనాల్లో కొమురవెల్లికి వచ్చే వారికి ఒక్కొక్కరికి సుమారు రూ.100 నుంచి రూ.200 వరకు ఖర్చు అవుతుండేది. కరీంనగర్ నుంచి వచ్చే ప్రయాణికులకు సుమారు రూ.100 నుంచి రూ.150 వరకు ఖర్చు అయ్యేది. రైలు ప్రయాణం అందుబాటులోకి రావడంతో రవాణా ఖర్చులు సగానికి తగ్గే అవకాశం ఉందని ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.రైల్వే స్టేషన్ ప్రారంభంతో కొమురవెల్లి పుణ్యక్షేత్రానికి భక్తుల రాక మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. భక్తుల సంఖ్య పెరిగితే ఆలయ పరిసర ప్రాంతాల్లోని పూలు, ప్రసాదాలు, పూజా సామగ్రి, హోటళ్లు, చిన్న వ్యాపారాలు, ఇతర వాణిజ్య కార్యకలాపాలకు కూడా ఊతం లభించే అవకాశం ఉంది. తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.కొమురవెల్లి మల్లన్న ఆలయానికి తెలంగాణతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు వస్తుంటారు. ముఖ్యంగా హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. కొత్త రైల్వే స్టేషన్ ద్వారా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగు పడనుంది.కొమురవెల్లి పుణ్యక్షేత్రానికి రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ చాలాకాలంగా కొనసాగుతోంది. భక్తులు, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు ఈ అంశాన్ని పలుమార్లు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లారు. చివరకు రైల్వే స్టేషన్ అందుబాటులోకి రావడంతో వారి చిరకాల ఆకాంక్ష నెరవేరినట్లయింది. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి, మాజీ గవర్నర్ దత్తాత్రేయ, ఎంపీలు రఘునందన్‌రావు, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమానికి ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కొమురవెల్లిలో రైల్వే స్టేషన్ ప్రారంభం కేవలం రవాణా సౌకర్యం కల్పించే కార్యక్రమం మాత్రమే కాకుండా, పుణ్యక్షేత్ర అభివృద్ధికి కొత్త దిశను చూపించే కీలక పరిణామంగా స్థానికులు అభివర్ణిస్తున్నారు. రైలు రాకతో కొమురవెల్లి ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని భావిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం రైల్వే స్టేషన్ నుంచి కొమురవెల్లి మల్లన్న ఆలయం వరకు అనుసంధాన రవాణా సౌకర్యాలను కూడా మరింత బలోపేతం చేయాలని స్థానికులు కోరుతున్నారు. రైలు సమయాలకు అనుగుణంగా బస్సులు, ఇతర ప్రజా రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉంటే భక్తులకు మరింత ప్రయోజనం కలుగుతుందని చెబుతున్నారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ అందుబాటులోకి రావడంతో మల్లన్న భక్తుల ప్రయాణ కష్టాలకు తెరపడనుంది. రోడ్డు మార్గంలో గంటల తరబడి ప్రయాణించి, వాహనాల కోసం ఎదురుచూసే పరిస్థితులకు బదులుగా రైలు ప్రయాణంతో తక్కువఅవకాశం ఉంది.

## మిర్యాలగూడ పట్టణ ప్రజలకు నిరంతర తాగునీటి నీ అందించడమే నా లక్ష్యం

### అమృత్ 2.0 పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ** : మిర్యాలగూడ పట్టణ ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, ప్రతి ఇంటికి 24 గంటల పాటు నాణ్యమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో చేస్తున్న అమృత్ స్కీమ్ 2.0 పనులను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా పెద్ద దేవులపల్లి వద్ద అమృత్ 2.0 పథకం కింద నిర్మిస్తున్న నూతన పంప్ హౌస్ నూతన పైప్‌లైన్ నిర్మాణ పనులను పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించి, పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో పాటు నిర్ణీత గడువులోపు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అనంతరం మిర్యాలగూడ పట్టణంలో వివిధ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న 12 నూతన ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకుల పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి, పట్టణ ప్రజలకు నిరంతరాయంగా 24 గంటల తాగునీటి సరఫరా అందేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, మిర్యాలగూడ పట్టణంలో తాగునీటి సమస్య గతంలో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని, ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు అమృత్ 2.0 పథకం పూర్తయిన అనంతరం పట్టణ ప్రజలకు నాణ్యమైన, నిరంతర తాగునీటి సరఫరా అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు,ఇతర అధికారులు, కాంట్రాక్టర్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిని నియమించి ఫీజు బకాయిలను విడుదల చేయాలి

### బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ విజ్ఞప్తి

**మిర్యాలగూడ** : ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుత నిరసనకు దిగిన విద్యార్థులకు మద్దతుగా రేవంత్ రెడ్డి నిలవడం శుభసూచకమే గాని ఇక్కడ ఉన్న విద్యార్థుల బాధలు కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మరో జన్ జీ ఉద్యమం ప్రారంభం కాకముందే విద్యార్థుల సమస్యలు తీర్చాలని అలాగే రాహుల్ గాంధీ సంగతి దేవుడెరుగు కానీ మీ మంత్రివర్గంలో జెన్ జీ విద్యాశాఖ మంత్రిని నియమించండి అని విజ్ఞప్తి చేస్తున్నాం.



## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ** : మిర్యాలగూడ పట్టణంలోని 10వ వార్డులో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు ఈ సందర్భంగా జరుగుతున్న పనుల నాణ్యత, పురోగతి, నిర్మాణ విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు డ్రైనేజీ నిర్మాణంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ప్రతి దశలో నాణ్యతను పాటించాలని సూచించారు పట్టణ ప్రజలకు మెరుగైన పారిశుధ్య వసతులు కల్పించడం, వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలను నివారించడం, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నాము అని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దొడ్డి కొమురయ్య హాల్ లో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో

### ఆదివారం నాడు నిర్వహించిన కార్యక్రమంలో



**(దిక్సూచి ప్రతినిధి) జూలై 26:** దొమ్మటి కిరణ్ కుమార్ రావు కి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జాతీయ అవార్డుతో పాటు శాలువాతో ఘనంగా సత్కారించిన బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ ఈకార్యమనిక ముఖ్యఅతిధిగా తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హాజరై అవార్డులు ప్రధానం చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏరుపాటులో( జె.ఏ.సి. ) జాయింట్ యాక్షన్ కమిటీ పాత్ర ఎంతో కీలకమైనది రాష్ట్ర సాధన కోసం జెఏసి ఆధ్వర్యంలో జిల్లా ల వ్యాప్తంగా నిరాహార దీక్షలు రోడ్లు, బ్లాక్ లు, ర్యాలీలు, నిరసనలు, నిర్వహించిన, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చాం అనిరసనలే తెలంగాణ సాధనకు దారితీసాయి ఉద్యమంలో జేఏసీ కన్వీనర్ గా దొమ్మాటి కిరణ్ కుమార్ రావు చేసిన సేవలు, కృషి ప్రశంసనీయమైనవి అని అన్నారు. ఈ సందర్భంగా దొమ్మాటి కిరణ్ కుమార్ రావు మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావడానికి సహకరించిన (బి.ఎస్.ఏ ) బహుజన సాహితి అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రధాన అనుచరుడు ఏ.పద్మా రెడ్డి పై కేసు నమోదు

దళిత మహిళా జర్నలిస్టును
దూషించినందుకు అట్రాసిటీ కేసు నమోదు
ఎమ్మెల్యే పేరు చెప్పుకొని
బెదిరింపుల రాజకీయం.?
కల్తీ పనీర్ వ్యవహారాన్ని
ప్రశ్నించినందుకే దాడి చేశారా.?
అక్రమ దందాలకు అండగా
నిలుస్తున్నారనే ఆరోపణలు
పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి నిజానిజాలు
బయటపెట్టాలని ప్రజల డిమాండ్




హైదరాబాద్: **(దిక్సూచి ప్రతినిధి) జూలై 26:** కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో దళిత మహిళా జర్నలిస్టును దూషించడం, బెదిరించడం వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రధాన అనుచరుడు ఏ.పద్మారెడ్డి పై "ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ" చట్టం కింద కేసు నమోదైనదని బాధితులు తెలిపారు. జర్నలిస్టు విధులు నిర్వహిస్తూ కుషాయిగూడ లోని మురళీకృష్ణ పార్లర్ లో కల్తీ పనీర్ విక్రయాల అంశాన్ని వెలుగులోకి తీసుకురావడానికి ప్రయత్నించగా, ఆమెను లక్ష్యంగా చేసుకొని అత్యంత అసభ్య పదజాలాలతో దుర్భాషలాడటంతో పాటు రిపోర్టర్లను సైతం బెదిరించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికంగా వినిపిస్తున్న ఆరోపణల ప్రకారం, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రధాన అనుచరుడిగా చెప్పుకునే ఎ. పద్మా రెడ్డి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేరును, అధికారంను అడ్డుపెట్టుకొని అనేక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారనే ప్రచారం సాగుతోంది. కల్తీ పనీర్ విక్రయాలపై ప్రశ్నించిన మహిళా జర్నలిస్టుపై తీవ్ర స్థాయిలో వ్యక్తిగత దూషణలకు దిగడమే కాకుండా, "రిపోర్టర్ల అంతు చూస్తా" "ముక్కు నేలకు రాయిస్తా" "పిచ్చకుంట్ల రిపోర్టర్లు" అంటూ హెచ్చరికలు చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇదే మొదటిసారి కాదని, గతంలో కూడా ఆయనపై పలు ఆరోపణలు వచ్చినప్పటికీ ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న బేతి సుభాష్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఇలా అధికార పార్టీ నాయకుల పేర్లు వినియోగిస్తూ స్థానికంగా సిసిఎల్ ని అడ్డుపెట్టుకొని అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ ఏ ఉద్యోగం చేయకుండా కేవలం సెటిల్మెంట్లే జీవనోపాధిగా చేసుకొని అక్రమాలకు పాల్పడుతున్నారనే చర్చ ప్రజలలో కొనసాగుతోంది. వాస్తవానికి అక్రమాలకు మధ్యవర్తిగా వ్యవహరించడం వసూళ్లే ధ్యేయంగా పెట్టుకొని జీవించడం జరుగుతుందని, అయితే అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపైన బెదిరింపులకు పాల్పడుతూ వాస్తవాలను వెలుగులోకి తీసుకురాకుండా చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి పడేటట్లు చేసిందన్న విమర్శలు ఏ. పద్మా రెడ్డి పై చాలా ఉన్నాయి. ఈ ఘటన జరిగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి వారం రోజులు అయిన ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు నిన్న 25 తేదీ నాడు జర్నలిస్టు సంఘాల ఒత్తిడితో కేసు నమోదు అయ్యింది అంటే ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రభావం పోలీసు అధికారులపై ఎంత తీవ్రస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు అని జర్నలిస్టు సంఘాలు మండిపడుతున్నాయి. కుషాయిగూడ పరిధిలో అక్రమ నిర్మాణాలు, అనుమతులు లేని షెడ్లు, నిబంధనలకు విరుద్ధంగా బోరింగ్‌లు, ఇతర అక్రమ కార్యకలాపాలకు ఆయన పూర్తిగా సహకరిస్తున్నారనే ఆరోపణలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారాల్లో ప్రజాప్రతినిదుల పేరును ఉపయోగించి వసూళ్లు జరిగాయనే అభియోగాలు కూడా ఉన్నాయి. ఈ విషయం తెలిసి ప్రజాప్రతినిధులు కూడా మౌనంగా ఉండడం వెనుక అంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి. అధికారులు గతంలో జరిగిన విషయాలపై కూడా సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. ఒక మహిళా జర్నలిస్టు తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తున్న సమయంలో ఆమెపై దుర్భాషలు మాట్లాడటం, బెదిరింపులకు దిగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని జర్నలిస్టు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛను, పత్రికా స్వేచ్ఛను అవినీతి అక్రమాలు చేసేవాళ్లు అణిచివేసే ప్రయత్నాలను సహించబోమని జర్నలిస్టు సంఘాలు హెచ్చరించాయి. ప్రజాప్రతినిధుల పేర్లు చెప్పుకొని చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ప్రయత్నాలు జరిగితే వాటిపై ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం రాజీపడకుండా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు. సమాజంలో జరుగుతున్న అనేక అక్రమాలకు రాజకీయ అండ ఉందనే అనుమానాలు తొలగించాలంటే ఆరోపణలపై నిష్పక్షపాత దర్యాప్తు జరిపి, ఎవరైనా తప్పు చేసినట్లు తేలితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై నమోదైన కేసు దర్యాప్తు పారదర్శకంగా సాగి, బాధితురాలికి న్యాయం జరగడంతో పాటు భవిష్యత్తులో జర్నలిస్టులపై బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడే వ్యక్తులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు కోరుతున్నాయి.

## కేసు దర్యాప్తులో ఎందుకు నిర్లక్ష్యం పేట్ బషీర్బాద్ స్టేషన్లో లో

దర్యాప్తు కేసు నంబర్ 811, తేదీ 8-6-2026లో మొత్తం 9
మంది నిందితులు ఉన్నారని చెబుతున్నప్పటికీ..
ఇద్దరికే నోటీసులు ఎందుకు ఇచ్చారు?
కేసు పెట్టిన ఫిర్యాదు దారులనే అడిగిన ప్రశ్నలు పదేపదే
అడుగుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు అంటున్న ఫిర్యాదుదారులు
నిందితులు పోలీసుల పరిధిలో ఉన్నప్పటికీ
నోటీసులు ఇవ్వడంలో ఇంత ఆలస్యం ఎందుకు?
కేసు విచారణలో దర్యాప్తు అధికారులు ఎందుకు కాలయాపన
చేస్తున్నారన్న ఆరోపణలకు సమాధానం ఏమిటి?
కేసును ఆలస్యం చేయడం వెనుక ఏమైనా కారణాలు ఉన్నాయా?
కేసును నీరుగార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న
అనుమానాలపై అధికారులు ఎందుకు స్పందించడం లేదు?
కీలక సాక్షిని బెదిరిస్తున్నారని వచ్చిన ఆరోపణలపై
పోలీస్ శాఖ ఏ చర్యలు తీసుకుంది?
కేసుతో సంబంధం లేని వ్యక్తి సాక్షిని బెదిరిస్తున్నాడన్న
ఆరోపణలు నిజమైతే అతనిపై చర్యలు ఎందుకు లేవు?
బాధితులు, సాక్షులకు రక్షణ కల్పించాల్సిన
బాధ్యత పోలీస్ శాఖకు లేదా?
నిందితులందరిపై సమానంగా చట్టం అమలు చేస్తున్నారా?
లేక కొందరికి ప్రత్యేక మినహాయింపులా?






హైదరాబాద్ **(దిక్సూచి ప్రతినిధి) జూలై 26:** (స్వాతిముత్యం) పేట్ బషీర్ బాద్ పోలీస్ స్టేషన్లో న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించిన బాధితులకు వేగవంతమైన దర్యాప్తు, నిష్పక్షపాత విచారణ అందాల్సి ఉండగా పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసు నంబర్ 811, తేదీ 8-6-2026 విషయంలో జరుగుతున్న పరిణామాలు పలు అనుమానాలకు తావిస్తున్నాయని బాధిత వర్గాలు ఆరోపిస్తున్నాయి. భారతీయ న్యాయ సంహిత (దీఛీూ) సెక్షన్ 85 కింద నమోదైన ఈ కేసులో మొత్తం తొమ్మిది మంది నిందితులు ఉన్నప్పటికీ, ఇప్పటివరకు కేవలం ఇద్దరికే నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. మిగిలిన నిందితులు కేసు నమోదు అయిన తర్వాత మూడు వారాలుగా అందుబాటులో ఉన్నప్పటికీ వారికి నోటీసులు ఎందుకు ఇవ్వలేదన్న ప్రశ్నలు ఇప్పుడు తీవ్రంగా వినిపిస్తున్నాయి. కేసు నమోదై రోజులు గడుస్తున్నా దర్యాప్తు ముందుకు సాగకపోవడం, నిందితులందరిపై ఒకే విధమైన చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం, కొందరికి మాత్రమే నోటీసులు ఇచ్చి మిగిలిన వారిని ఎందుకు వదిలేశారన్న అంశం చర్చనీయాంశంగా మారింది. నిందితులు పోలీసులకు అందుబాటులో ఉన్నప్పటికీ నోటీసులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దర్యాప్తులో ఆలస్యం జరిగితే సాక్ష్యాలు ప్రభావితం కావచ్చని, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని బాధిత వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

### తొమ్మిది మందిలో ఇద్దరికే నోటీసులా..?

కేసులో మొత్తం తొమ్మిది మంది నిందితులు ఉన్నట్లు బాధిత వర్గాలు చెబుతున్నాయి. అయితే వారిలో కేవలం ఇద్దరికే నోటీసులు ఇచ్చి, మిగిలిన ఏడుగురిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక కారణమేంటని ప్రశ్నిస్తున్నారు. నిందితులందరికీ చట్టం సమానంగా వర్తించాల్సి ఉండగా, కొందరిపై చర్యలు.. మరికొందరిపై మౌనం ఎందుకు అన్నది పోలీస్ శాఖ సమాధానం చెప్పాల్సిన ప్రశ్నగా మారింది. నిందితులు మూడు వారాలుగా అందుబాటులో ఉన్నారని బాధితులు చెబుతున్న నేపథ్యంలో, వారిని విచారించేందుకు లేదా చట్టపరమైన నోటీసులు ఇవ్వడానికి ఇంత కాలయాపన ఎందుకు జరిగిందని ప్రశ్నిస్తున్నారు. దర్యాప్తు అధికారులు కేసు పురోగతిపై బాధితులకు స్పష్టమైన సమాచారం ఇవ్వకపోవడం కూడా అనుమానాలకు కారణమవుతోందని వారు అంటున్నారు. కేసులో కీలక సాక్షిని బెదిరిస్తున్నారని కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాక్షిని భయపెట్టి కేసు నుంచి వెనక్కి తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు ఉన్నప్పటికీ, పోలీస్ శాఖ అధికారులు దీనిపై తగిన చర్యలు తీసుకోకపోవడం ఏమిటని బాధిత వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. సాక్షిని బెదిరిస్తున్న వ్యక్తి కేసుతో ప్రత్యక్ష సంబంధం లేని వ్యక్తి అని చెబుతున్నప్పటికీ, అతనిపై ఫిర్యాదులు వచ్చినా పోలీసులు ఎందుకు స్పందించలేదన్నది మరో ప్రశ్న. ఒకవైపు కేసు విచారణలో జాప్యం, మరోవైపు సాక్షులను బెదిరిస్తున్నారన్న ఆరోపణలు.. ఇవన్నీ కలిపి చూస్తే దర్యాప్తు ప్రక్రియపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని బాధితులు పేర్కొంటున్నారు.

### కేసును నీరుగార్చే ప్రయత్నమా..?

కేసు నమోదైన తర్వాత పోలీసులు వేగంగా దర్యాప్తు పూర్తి చేసి, అందుబాటులో ఉన్న నిందితులను విచారించి, సాక్ష్యాలను సేకరించాల్సి ఉంటుంది. కానీ కేసులో నిందితులందరూ అందుబాటులో ఉన్నప్పటికీ నోటీసులు ఇవ్వడంలో జాప్యం ఎందుకు జరుగుతోందన్నది అర్థంకాని విషయంగా మారింది. ఒకవైపు నిందితులకు అనుకూలంగా సమయం లభిస్తుండగా, మరోవైపు బాధితులు, సాక్షులు ఒత్తిడికి గురయ్యే పరిస్థితులు ఏర్పడితే దర్యాప్తు నిష్పక్షపాతంగా సాగుతుందా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కేసు విచారణను కావాలనే ఆలస్యం చేస్తున్నారా..? కొందరికి మాత్రమే ప్రయోజనం కల్పించేలా వ్యవహరిస్తున్నారా..? లేక దర్యాప్తు ప్రక్రియలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించిందా..? అనే అనుమానాలు బాధిత వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ ఆరోపణలపై పేట్ బషీరాబాద్ పోలీస్ అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.

### ఉన్నతాధికారులు స్పందించాలి

కేసు నంబర్ 811 విషయంలో ఇప్పటివరకు తీసుకున్న చర్యలు ఏమిటి..? మొత్తం తొమ్మిది మంది నిందితుల్లో ఇద్దరికే నోటీసులు ఎందుకు ఇచ్చారు..? మిగిలిన నిందితులకు నోటీసులు ఎప్పుడు ఇస్తారు..? వారు పోలీసులకు అందుబాటులో ఉన్నప్పటికీ ఎందుకు ఆలస్యం జరిగింది..? సాక్షిని బెదిరిస్తున్నారని వచ్చిన ఆరోపణలపై ఏం చర్యలు తీసుకున్నారు..? కేసుతో సంబంధం లేని వ్యక్తి జోక్యంపై ఎందుకు స్పందించలేదు..? అన్న ప్రశ్నలకు పోలీస్ శాఖ సమాధానం చెప్పాలని బాధిత వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. పోలీస్ శాఖపై ప్రజలకు నమ్మకం ఉండాలంటే ప్రతి కేసులోనూ పారదర్శకత, సమానత్వం, వేగవంతమైన దర్యాప్తు అవసరం. ఒక కేసులో కొందరిపై మాత్రమే చర్యలు తీసుకుని, మిగిలిన వారిపై కాలయాపన జరిగితే ప్రజల్లో అనుమానాలు రావడం సహజం. ముఖ్యంగా సాక్షులను బెదిరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నప్పుడు అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుంది. కేసు విచారణలో జరుగుతున్న జాప్యంపై ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించి, పూర్తి వివరాలతో దర్యాప్తు పురోగతిని పరిశీలించాలని బాధితులు కోరుతున్నారు. కేసును కాలయాపన చేయకుండా, నిందితులందరిపై చట్ట ప్రకారం సమాన చర్యలు తీసుకుని, సాక్షులకు రక్షణ కల్పించి, విచారణను నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ విజయవర్ధన్ వివరణ: కేసును దర్యాప్తు చేస్తున్నాము ఇంకా జరుగుతున్నది విచారణ జరుగుతుంది అంటూ నిర్లక్ష్య సమాధానం చెబుతున్నాడు ఏసిపి శంకర్ రెడ్డి వివరణ: దర్యాప్తు చేస్తున్నాము విచారణ జరుగుతుంది అంటూ బాధ్యత రాజకీయంగా సమాధానం.

## బోడుప్పల్ సర్కిల్‌లో మరో భారీ అక్రమ షెడ్ నిర్మాణం..! అధికారుల మౌనంపై స్థానికుల ఆగ్రహం

మేడిపల్లి విహారిక కాలనీ కమాన్ ఎదురుగా భారీ షెడ్
నిర్మాణం.. నిబంధనలు పాటిస్తున్నారా అనే ప్రశ్నలు
చైన్‌మ్యాన్ కనుసైగల్లోనే అక్రమ నిర్మాణాలా..?
స్థానికుల ఆరోపణలు
అధికారులునిర్మాణదారుల మధ్య చైన్‌మ్యాన్
మధ్యవర్తిత్వం వహిస్తున్నాడా..? విచారణకు డిమాండ్
అక్రమ సంపాదనే లక్ష్యంగా చైన్‌మ్యాన్
వ్యవహరిస్తున్నాడంటూ స్థానికుల తీవ్ర ఆరోపణలు
జనావాసాల మధ్య భారీ నిర్మాణం..
టౌన్ ప్లానింగ్ ఎక్కడ..?
బోడుప్పల్ సర్కిల్‌లో చట్టానికి తూట్లు..? విచ్చలవిడిగా
పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు
అక్రమ కట్టడాలపై చర్యలు శూన్యం..
ప్రజల భద్రతపై పెరుగుతున్న ఆందోళన





మల్కాజిగిరి **(దిక్సూచి ప్రతినిధి) జూలై 26:** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, మేడిపల్లి డివిజన్‌లోని విహారిక కాలనీ కమాన్ ఎదురుగా భారీ షెడ్ నిర్మాణం కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నిర్మాణం చట్టబద్ధమైన అనుమతులతో జరుగుతోందా, లేక నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్నారా అనే అంశంపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం, జనావాసాల మధ్య భారీ షెడ్ నిర్మాణం బహిరంగంగానే కొనసాగుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ యంత్రాంగం ఇప్పటివరకు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని వారు అంటున్నారు. నిర్మాణానికి అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని ప్రజలకు వెల్లడించాలని కోరుతున్నారు.ఈ వ్యవహారంలో సంబంధిత చైన్‌మ్యాన్ పాత్రపై కూడా స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. అధికారులు మరియు అక్రమ నిర్మాణదారుల మధ్య చైన్‌మ్యాన్ మధ్యవర్తిత్వం వహిస్తూ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నాడని, అక్రమంగా ఆర్థిక లాభాలే లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని వారు ఆరోపిస్తున్నారు. అయితే, ఈ ఆరోపణలపై సంబంధిత చైన్‌మ్యాన్ లేదా మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. కొంతమంది స్థానికులు ఈ నిర్మాణంపై ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు కనిపించడం లేదని వాపోతున్నారు. బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ఇప్పటికే అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నాయని, వాటిపై కఠిన చర్యలు లేకపోవడంతో మరిన్ని నిబంధనల ఉల్లంఘనలు జరుగుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు.జనావాసాల మధ్య ఇలాంటి భారీ నిర్మాణాలు కొనసాగుతుండటంతో ప్రజల భద్రతపై కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా ఉంటే వెంటనే పనులను నిలిపివేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, మేడిపల్లి డివిజన్ పరిధిలోని విహారిక కాలనీ కమాన్ ఎదురుగా కొనసాగుతున్న షెడ్ నిర్మాణంపై సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు....

# స్పోర్ట్స్

## బ్యాటింగ్‌లో ఫ్లాప్.. బౌలింగ్‌లో హిట్..
## కట్‌చేస్తే.. 14 ఏళ్ల టీ20 హిస్టరీలో తొలి ప్లేయర్‌గా..

జింబాబ్వేతో జరిగిన రెండో టీ20లో కూడా టీమిండియా భారీ విజయాన్ని నమోదు చేసింది. హరారేలో జరిగిన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు 20 ఓవర్లలో 219 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో జింబాబ్వే 17.5 ఓవర్లలో 129 పరుగులు చేసి 90 పరుగులకే ఆలౌట్ అయింది. ఇంత తక్కువ స్కోరుకే ఆలౌట్ కావడానికి అభిషేక్ శర్మే కారణం.



జింబాబ్వేతో జరిగిన రెండో టీ20లో భారత యువ బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ ఒక అరుదైన రికార్డు సృష్టించాడు. భారత జట్టులోని మరే ఇతర ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ సాధించలేని ఘనతను అతను సాధించాడు. జింబాబ్వేతో జరిగిన రెండో టీ20లో భారత యువ బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ ఒక అరుదైన రికార్డు సృష్టించాడు. భారత జట్టులోని మరే ఇతర ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ సాధించలేని ఘనతను అతను సాధించాడు. హరారేలో జింబాబ్వేతో జరిగిన రెండో టీ20ఐలో అభిషేక్ శర్మ తన 2.5 ఓవర్లలో 17 పరుగులిచ్చి 3 వికెట్లు తీసి, అంతర్జాతీయ పురుషుల టీ20 క్రికెట్ చరిత్రలో ఒకే మ్యాచ్‌లో 3 వికెట్లు తీసిన తొలి భారత ఓపెనర్‌గా నిలిచాడు. హరారేలో జింబాబ్వేతో జరిగిన రెండో టీ20ఐలో అభిషేక్ శర్మ తన 2.5 ఓవర్లలో 17 పరుగులిచ్చి 3 వికెట్లు తీసి, అంతర్జాతీయ పురుషుల టీ20 క్రికెట్ చరిత్రలో ఒకే మ్యాచ్‌లో 3 వికెట్లు తీసిన తొలి భారత ఓపెనర్‌గా నిలిచాడు. అభిషేక్ శర్మ సాధించిన ఘనత చాలా అరుదైనది, ఎందుకంటే భారత టీ20 అంతర్జాతీయ చరిత్రలో ఓపెనర్‌గా ఏ ఇతర బ్యాట్స్‌మెన్ కూడా కనీసం 2 వికెట్లు తీయలేదు. అందుకే ఈ యువ బ్యాట్స్‌మెన్ రికార్డు చాలా ముఖ్యమైనది. అభిషేక్ శర్మ సాధించిన ఘనత చాలా అరుదైనది, ఎందుకంటే భారత టీ20 అంతర్జాతీయ చరిత్రలో ఓపెనర్‌గా ఏ ఇతర బ్యాట్స్‌మెన్ కూడా కనీసం 2 వికెట్లు తీయలేదు. అందుకే ఈ యువ బ్యాట్స్‌మెన్ రికార్డు చాలా ముఖ్యమైనది. అంతర్జాతీయ మ్యాచ్‌లో ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా మూడు వికెట్లు తీసిన చివరి భారత ఆటగాడు వీరేంద్ర సెహ్వాగ్. అతను 2012లో ఆస్ట్రేలియాతో జరిగిన వన్డేలో ఈ ఘనతను సాధించాడు. అప్పటి నుంచి ఏ భారత ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ కూడా అంతర్జాతీయ మ్యాచ్‌లో మూడు వికెట్లు తీయలేదు. అంతర్జాతీయ మ్యాచ్‌లో ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా మూడు వికెట్లు తీసిన చివరి భారత ఆటగాడు వీరేంద్ర సెహ్వాగ్. అతను 2012లో ఆస్ట్రేలియాతో జరిగిన వన్డేలో ఈ ఘనతను సాధించాడు. అప్పటి నుంచి ఏ భారత ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ కూడా అంతర్జాతీయ మ్యాచ్‌లో మూడు వికెట్లు తీయలేదు. ఇప్పుడు, సరిగ్గా 14 సంవత్సరాల తర్వాత, టీమ్ ఇండియా బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ ఒక టీ20 మ్యాచ్‌లో 3 వికెట్లు పడగొట్టాడు. దీనితో, అతను టీ20 క్రికెట్ చరిత్రలో మూడు వికెట్లు తీసిన తొలి భారత ఓపెనర్‌గా నిలిచాడు. ఇప్పుడు, సరిగ్గా 14 సంవత్సరాల తర్వాత, టీమ్ ఇండియా బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ ఒక టీ20 మ్యాచ్‌లో 3 వికెట్లు పడగొట్టాడు. దీనితో, అతను టీ20 క్రికెట్ చరిత్రలో మూడు వికెట్లు తీసిన తొలి భారత ఓపెనర్‌గా నిలిచాడు.

## హార్దిక్ పాండ్య విషయంలో
## BCCI సంచలన నిర్ణయం అసలు ప్లాన్ ఏంటంటే?

హార్దిక్ పాండ్యాపై బీసీసీఐ స్పెషల్ ఫోకస్ – రాబోయే ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లకు దూరంగా ఉండనున్న స్టార్ ఆల్ రౌండర్



టీమ్ఇండియా అత్యంత కీలకమైన మ్యాచ్ విన్నర్, స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య కెరీర్‌కు సంబంధించి బీసీసీఐ పెద్దలు ఒక సంచలన నిర్ణయాన్ని తీసుకున్నారు. ఇప్పటివరకు జట్టులో ప్రధాన పాత్ర పోషించిన అతడిని రాబోయే ద్వైపాక్షిక సిరీస్‌ల నుంచి పూర్తిగా పక్కన పెట్టాలని బోర్డు సెలెక్టర్లు, మెడికల్ టీమ్ ప్లాన్ చేయడం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పుడు విజయాల కంటే ప్లేయర్ లాంగ్ టర్మ్ ఫిట్‌నెస్ ముఖ్యమని భావించిన బోర్డు ఇటీవల ఒక నిర్ణయం తీసుకుంది. దీని వెనుక అసలు కారణం ఏంటి, హార్దిక్ విషయంలో బోర్డు వేసిన ఆ మాస్టర్ ప్లాన్ ఏంటో తెలిస్తే ఎవరైనా షాక్ అవ్వాల్సిందే. అసలు వివరాల్లోకి వెళితే

### సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో స్టార్ ప్లేయర్

ఐపీఎల్ 2026 సీజన్ ముగింపు దశలో హార్దిక్ పాండ్య తొడ కండరాల గాయంతో చాలా తీవ్రంగా ఇబ్బంది పడ్డాడు. ఈ ఫిట్‌నెస్ సమస్యల కారణంగానే అతను ఇటీవల జరిగిన అఫ్ఘానిస్థాన్, ఇంగ్లాండ్ వన్డే సిరీస్‌లకు పూర్తిగా దూరమయ్యాడు. ప్రస్తుతం అతను బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్?లో మెడికల్ టీమ్ పర్యవేక్షణలో కోలుకుంటున్నాడు. నిజానికి ఈ గాయం కంటే ముందే అతను ఫిట్‌నెస్ సాధించే దిశగా బాగానే రికవర్ అయ్యాడు. కానీ మళ్లీ చిన్న సమస్య రావడంతో కోలుకునే ప్రక్రియలో కొన్ని ఊహించని అడ్డంకులు ఎదురయ్యాయి. అయితే ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని బోర్డు వర్గాలు వెల్లడించాయి. రాబోయే మ్యాచ్‌ల కోసం అతడిని తొందరపడి మైదానంలోకి దించకుండా వంద శాతం కోలుకునేందుకు మెడికల్ టీమ్ అతనికి కావాల్సినంత సమయం ఇస్తోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ మళ్లీ అనవసరమైన రిస్క్ తీసుకోకూడదని సెలెక్టర్లు భావిస్తున్నారు.

### వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కోసం

హార్దిక్ పాండ్య శరీరాన్ని దృష్టిలో ఉంచుకుని మెడికల్ స్టాఫ్ ఇప్పుడు ఒక ప్రత్యేకమైన పర్ఫార్మెన్స్ బ్లాక్ ప్రోగ్రామ్‌ను డిజైన్ చేసింది. సిరీస్ డెడ్‌లైన్ల ప్రెషర్ ఏ మాత్రం లేకుండా అతను పూర్తి స్థాయి అథ్లెటిక్ ఫిట్‌నెస్ సాధించడమే ఈ కొత్త ప్రోగ్రామ్ ముఖ్య ఉద్దేశం. సాధారణంగా ఏదైనా సిరీస్ దగ్గరపడుతున్నప్పుడు ఆటగాళ్లు త్వరగా కోలుకోవాలనే ఒత్తిడికి గురవుతుంటారు. కానీ హార్దిక్ విషయంలో అలాంటి టైమ్ లిమిట్ ఏదీ లేకుండా కేవలం ఫిజికల్ కండిషనింగ్‌పై మాత్రమే ఫోకస్ చేసేలా ఈ ట్రైనింగ్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్రోగ్రామ్ ద్వారా అతను తన బౌలింగ్ కండరాలను మరింత బలపర్చుకునే అవకాశం దొరుకుతుంది. ఏదో ఒక చిన్న సిరీస్‌లో ఆడి మళ్లీ గాయపడటం కంటే ఇలా లాంగ్ టర్మ్ ప్లాన్‌తో వెళ్లడమే ప్లేయర్‌కు జట్టుకు ఎంతో మేలు చేస్తుందని కోచ్‌లు నమ్ముతున్నారు.

### 2027 వన్డే వరల్డ్ కప్ కోసం బిగ్ ప్లాన్

2027లో దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియాల వేదికగా జరగబోయే వన్డే వరల్డ్ కప్ నాటికి హార్దిక్‌ను పూర్తిస్థాయిలో ఫిట్‌గా ఉంచడమే బీసీసీఐ మెయిన్ టార్గెట్. అందుకే రాబోయే పన్నెండు నెలల కాలంలో అతనిపై ఎక్కువ వర్క్‌లోడ్ పడకుండా ప్రధానంగా యాభై ఓవర్ల ఫార్మాట్‌పైనే బోర్డు దృష్టి పెట్టింది. మిగిలిన ద్వైపాక్షిక వైట్ బాల్ మ్యాచ్‌లకు అతనికి పూర్తిగా రెస్ట్ ఇవ్వాలని సెలెక్టర్లు చూస్తున్నారు. వరల్డ్ కప్ లాంటి మెగా టోర్నమెంట్‌లో హార్దిక్ లాంటి ఆల్ రౌండర్ జట్టులో ఉండటం ఎంత అవసరమో అందరికీ తెలిసిందే. ముఖ్యంగా ఫాస్ట్ బౌలింగ్‌కు అనుకూలించే పిచ్‌లపై ముగ్గురు ఫాస్ట్ బౌలర్లతో బరిలోకి దిగాల్సి వచ్చినప్పుడు బ్యాటింగ్ స్కిల్స్ ఉన్న పేస్ ఆల్ రౌండర్ పాత్ర చాలా కీలకం అవుతుంది. ఆ సమయానికి అతను పీక్ ఫామ్‌లో ఉండేలా ఈ కొత్త ప్లాన్ ఎంతగానో ఉపయోగపడనుంది.

### ఐపీఎల్ ట్రేడింగ్?లో హార్దిక్

ఒకవైపు జాతీయ జట్టు కోసం తన ఫిట్‌నెస్‌ను మెరుగుపరుచుకునే పనిలో బిజీగా ఉన్న హార్దిక్ పాండ్యా పేరు ఐపీఎల్ వర్గాల్లో కూడా బాగా హల్‌చల్ చేస్తోంది. వచ్చే ఐపీఎల్ సీజన్‌కు ముందే జరగబోయే ట్రేడింగ్ విండోలో హార్దిక్ జట్టు మారబోతున్నాడనే ప్రచారం జోరుగా సాగుతోంది.

## ఆ వార్తలు చదువుతున్నప్పుడు నాకు చాలా కోపం వచ్చింది రోహిత్ రిటైర్మెంట్ పుకార్లపై మాజీ క్రికెటర్ ఫైర్

రోహిత్ శర్మ రిటైర్మెంట్ వార్తలపై స్పందించిన టీమ్ఇండియా మాజీ ప్లేయర్ ఫైర్– హిట్‌మ్యాన్ రిటైర్ వార్తల గురించి చదివినప్పుడు తన చాలా కోపం వచ్చిందని వెల్లడి




టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై ఇంగ్లాండ్ పర్యనటలో సోషల్ మీడియా, మీడియాలో తీవ్రస్థాయిలో ప్రచారం జరిగింది. ఇంగ్లాండ్‌తో లార్డ్స్ మైదానంలో జరిగిన మ్యాచే రోహిత్‌కి చివరి వన్డే అని వార్తలు వచ్చాయి. ఎట్టకేలకు బీసీసీఐ కల్పించుకొని ఈ వార్తలను కొట్టిపారేసింది. ఈ నేపథ్యంలో రోహిత్ రిటైర్మెంట్ గురించి టీమ్ఇండియా మాజీ వికెట్ కీపర్ దీప్‌దాస్ గుప్తా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న కీలకమైన వన్డే సిరీస్ మధ్యలో రోహిత్ శర్మ రిటైర్మెంట్‌కు సంబంధించిన వార్తలు రావడం సరికాదన్నారు. ఆ వార్తలు చదువుతున్నప్పుడు తనకు చాలా కోపం వచ్చిందని తెలిపారు. “రోహిత్ శర్మ రిటైర్మెంట్ గురించి వార్తలు చదివినప్పుడు, విన్నప్పుడు నాకు చాలా కోపం వచ్చింది. అసలు హిట్‌మ్యాన్ రిటైర్మెంట్ గురించి అటువంటి చర్చలు ఎందుకు తలెత్తాయో అర్థం కాలేదు. ఎవరైనా పరుగులు చేస్తున్నంత కాలం ఆడుతూనే ఉంటారు. అనుమానాలు సృష్టించినప్పుడే ప్రశ్నలు తలెత్తుతాయి. నిజాయితీగా చెప్పాలంటే ఏ సెలెక్టర్, కెప్టెన్, కోచ్ గానీ రోహిత్ శర్మ రిటైర్మెంట్ గురించి మాట్లాడడం నేను వినలేదు. మైదానం బయట ఏమైనా అని ఉంటే అది వేరే విషయం. దాని గురించి నాకు తెలియదు” అని ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో దీప్‌దాస్ గుప్తా తెలిపారు.

### వారిని స్పెషల్‌గా చూడొద్దు : దీప్‌దాస్ గుప్తా

2027లో జరగబోయే వన్డే ప్రపంచకప్ వరకు సాగే సుదీర్ఘ ప్రయాణంలో టీమ్ఇండియా స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను ప్రత్యేక వర్గంగా చూడవద్దని దీప్‌దాస్ గుప్తా సూచించారు. కేవలం వారి ప్రదర్శన ఆధారంగానే వరల్డ్‌కప్‌నకు ఎంపిక జరపాలని టీమ్ మేనేజ్‌మెంట్, జట్టు సెలెక్టర్లకు సూచించారు. రోహిత్, కోహ్లీ వంటి సీనియర్ ఆటగాళ్ల విషయంలో అనవసరమైన అనిశ్చితిని సృష్టించవద్దని కోరారు. “ఆటగాళ్ల ప్రదర్శన ముఖ్యమని భావించినప్పుడు, ఇలాంటి చర్చలకు తావు ఉండొద్దు. విరాట్, రోహిత్, శుభ్‌మన్ వంటి కొందరు ఆటగాళ్లకు ఎక్కువ అవకాశాలు రావొచ్చు. ఎందుకంటే వారు గత కొన్నేళ్లుగా అద్భుతంగా రాణిస్తున్నారు. ఆటగాళ్లను స్వేచ్ఛగా వదిలేయండి. ఎవరినీ స్పెషల్‌గా చూడకండి” అని దీప్‌దాస్ గుప్తా పేర్కొన్నారు.

### ఆ వార్తలను ఖండించిన బీసీసీఐ

ఇప్పటికే రోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై వచ్చిన వార్తలను బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఖండించారు. మీడియాలో వస్తోన్న వార్తలు అవాస్తవాలని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వస్తోన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదన్నారు. రోహిత్ వీడ్కోలు గురించి టీమ్ మేనేజ్‌మెంట్ చర్చించలేదని తెలిపారు. భారత్ తరఫున రోహిత్ ఇంకా క్రికెట్ ఆడుతాడని స్పష్టం చేశారు. మున్ముందు సిరీస్‌లకూ హిట్‌మ్యాన్ అందుబాటులో ఉంటాడని, వన్డే జట్టులో అతడు రెగ్యులర్ ప్లేయర్ అని వివరించారు. మీడియాలో వచ్చే ఊహాగానాలను ఫ్యాన్స్ నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. టీమ్ఇండియాకు రోహిత్ శర్మ సేవలు కొనసాగుతాయని అన్నారు.

### నా మనసులో ఆ ఆలోచన లేదు : రిటైర్మెంట్‌పై హిట్‌మ్యాన్ క్లారిటీ

ఇప్పటికే తన రిటైర్మెంట్ జరుగుతున్న ప్రచారంపై రోహిత్ శర్మ వివరణ ఇచ్చాడు. తన మనసులో ఆ ఆలోచనే లేదని తెలిపాడు. క్రికెట్లో కొనసాగుతున్నంత వరకు తనపై విమర్శలు వస్తూనే ఉంటాయని అన్నాడు. కానీ వాటితో పోరాడటం కాకుండా పరుగులు సాధించడంపైనే తాను దృష్టి పెడతానని చెప్పాడు. జట్టు విజయానికి తన వంతు సహకారం అందించడానికి ప్రయత్నిస్తానని వెల్లడించాడు.

“మైదానంలో నేను ఏమి చేస్తానన్నదే ముఖ్యం. జట్టు విజయానికి నా వంతు కృషి చేయడంపైనే నా దృష్టి అంతా ఉంటుంది. బయట జరిగే చర్చలు, విమర్శల గురించి అస్సలు పట్టించుకోను. అసలు అటువంటి చర్చలు లేకపోతే ఆటలో మజా ఏముంటుంది?. నా పని మైదానం లోపల ఉంటుంది. విమర్శకులకు పని బయట ఉంటుంది. నేను నాపై వచ్చే విమర్శలను అలాగే చూస్తాను. టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించడం, బ్యాట్‌తో నా కర్తవ్యాన్ని నిర్వర్తించడమే నా పని. “ అని రోహిత్ వ్యాఖ్యానించాడు.

## ‘ఈ టోర్నమెంట్ నాకు శాపం లాంటిది’ జూనియర్ స్క్వాష్ ఛాంపియన్ అనాహత్

వరల్డ్ స్క్వాష్ జూనియర్ ఛాంపియన్‌షిప్ 2026 ఛాంపియన్?గా నిలిచిన అనహత్ సింగ్ – సరికొత్త చరిత్ర సృష్టించిన 18ఏళ్ల యువ సంచలనం



భారత యువ సంచలనం అనాహత్ సింగ్? సరికొత్త చరిత్ర సృష్టించింది. 18 ఏళ్ల అనాహత్ సింగ్ 2026 ప్రపంచ స్క్వాష్ జూనియర్ ఛాంపియన్‌షిప్ జూనియర్ సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఈజిప్టునకు చెందిన రుఖ్యా సలేంను 11- 3, 11- 7, 11- 9 తేడాతో వరుసగా మూడు సెట్లలో ఓడించింది. దీంతో ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్‌లో స్వర్ణం సాధించిన భారత మొట్టమొదటి స్క్వాష్ క్రీడాకారిణిగా అనాహత్ నిలిచింది. ఈ సందర్భంగా ఆమె విజయం గురించి మాట్లాడింది.

### ‘నాకు ఓ శాపం లాంటిది’

‘ఈ విజయం నాకు ఎంతో విలువైనది. ఇప్పటికీ నాకు ఇది కలలాగే అనిపిస్తోంది. గత నాలుగేళ్లుగా నేను క్వార్టర్ ఫైనల్స్, సెమీ ఫైనల్స్?లోనే ఓడిపోతున్నాను. అందుకే దీని గురించి ఎవరైనా నన్ను అడిగినప్పుడు ‘ఈ టోర్నమెంట్ నాకు ఒక శాపం లాంటిది’ అని చెప్పేదానిని. జూనియర్ విభాగంలో నాకు ఇదే చివరి సంవత్సరం. ఈసారి తప్పితే ఈ టైటిల్ నెగ్గే ఛాన్స్ నాకు రాదు. అందుకే ఇది నాకు ఎంతో ప్రత్యేకం. ఒత్తిడికి లోనైతే నేను చాలా పేలవంగా ఆడతానని నాకు తెలుసు. అందుకే కోర్టులోకి వచ్చి నా షాట్లను కచ్చితంగా ఆడటంపై దృష్టి పెట్టాను. ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆడే ప్రతి క్షణాన్నీ ఆస్వాదించాలనుకున్నాను’ అని ఆమె చెప్పింది.

### అప్పుడు మిస్ అయినా!

కాగా, ఈ టోర్నీలో పాల్గొనడం అనాహత్?కు ఇది ఐదోసారి. ఇక పతకం సాధించడం మాత్రం తొలిసారి కాదు. ఆమె ఇదివరకే గతేడాది జరిగిన జూనియ్ స్క్వాష్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంది. అందులోనూ సత్తా చాటింది. అయితే గతేడాది ఆమె కాంస్యంతో సరిపెట్టుకుంది. కానీ ఈసారి రెట్టించిన ఉత్సాహంతో స్వర్ణ పతకమే లక్ష్యంగా అనాహత్ బరిలోకి దిగింది. అదే కసితో ఫైనల్?లోనూ అదరగొట్టి స్వర్ణం చేజిక్కించుకుంది. దీంతో ఈ ఘనత సాధించిన భారత తొలి అమ్మాయిగా రికార్డు కొట్టింది. ‘వరల్డ్? జూనియర్ స్క్వాష్‌లో బరిలోకి దిగడం ఇది ఐదోసారి. ఎట్టకేలకు గోల్డ్ మెడల్ సాధించినందుకు హ్యాపీగా ఉంది’ అని ఫైనల్ అనంతరం అనాహత్ తన ఆనందాన్ని వ్యక్తం చేసింది. ఫైనల్ మ్యాచ్‌లో అనాహత్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. మొదటి గేమ్‌లో, ఆమె తన ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా సులభంగా ఆధిక్యం సాధించింది. రెండో గేమ్‌లో ప్రత్యర్థి సలేం పుంజుకోవడానికి ప్రయత్నించగా, అనాహత్? కూడా ఒత్తిడిలో కూడా ఓపికగా ఆడింది. దీంతో చివరికి అనాహత్?దే పైచేయి అయ్యింది. మూడో గేమ్ కొంచెం ఉత్కంఠభరితంగా సాగినా, అనాహత్ కీలక సమయాల్లో కొన్ని అద్భుతమైన పాయింట్లు సాధించి వరుస సెట్లలో నెగ్గి హ్యాట్రిక్? కొట్టింది. టోర్నమెంట్ అంతటా అనాహత్ అద్భుతమైన ప్రదర్శన కనబర్చింది. ఇక ఫైనల్?లో నెగ్గి ఈ టైటిల్ సాధించడం ఆమెకు మరింత ప్రత్యేకం. ఆడిన 6 మ్యాచ్‌లలో ఆమె కేవలం 2 గేమ్‌ల్లోనే ఓడిపోయింది. తొలి దశలో ఆమె ఆస్ట్రేలియాకు చెందిన లిల్లీ విల్సన్, హాంకాంగ్‌కు చెందిన క్లో లో, మలేసియాకు చెందిన డోయిస్ యెహ్ సాన్ లీలను వరుస గేమ్‌లలో ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌లో స్థానం సంపాదించింది. ఆ తర్వాత క్వార్టర్ ఫైనల్స్‌లో ఈజిప్టునకు చెందిన హబీబా రిజ్క్‌ను, సెమీఫైనల్స్‌లో బార్బ్ సమేహ్‌ను 3- 1 తేడాతో ఓడించి ఫైనల్‌కు అర్హత సాధించింది.

### 21 ఏళ్ల నాటి రికార్డ్ బ్రేక్

ఈ విజయంతో అనాహత్ 21 ఏళ్ల నాటి రికార్డును అధిగమించింది. గతంలో 2005లో జోష్నా చినప్ప జూనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకుంది. కానీ టైటిల్ గెలవలేకపోయింది. ఈ విజయానికి ముందు భారత్?కు ఈటోర్నీలో ఇదే అతిపెద్ద విజయంగా ఉంది. ఇక 2011 నుంచి బాలికల జూనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఈజిప్ట్ క్రీడాకారిణులు వరుసగా ఆధిపత్యం చెలాయిస్తూ వచ్చారు. ఈ సుదీర్ఘ ఆధిపత్యానికి తాజాగా భారత సంచలనం అనాహత్ ఆధిపత్యానికి ముగింపు పలికింది. దీంతో ఇది భారత్?కు చిరస్మరణీయ విజయంగా భావించవచ్చు.

### టార్గెట్ 2028 ఒలింపిక్స్

ప్రస్తుతం అనహత్ ‘సీనియర్ ౹ూూా టూర్’ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో టాప్-20 క్రీడాకారిణులలో ఒకరిగా ఉన్నారు. లాస్ ఏంజిల్స్ 2028 ఒలింపిక్స్‌లో స్క్వాష్ క్రీడను తొలిసారిగా చేర్చనున్నారు. ఈ నేపథ్యంలో ఆమె సాధించిన ఈ చరిత్రాత్మక విజయం ఆమె ఆత్మవిశ్వాసాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళు ్ంది. జూనియర్ స్థాయిలో సాధించిన ఈ విజయాన్ని సీనియర్, ఒలింపిక్ స్థాయిలలో కూడా పునరావృతం చేసి, దేశ కీర్తిని మరింత పెంచాలని భారత క్రీడాభిమానులు ఆశిస్తున్నారు.

## వరల్డ్‌కప్ గెలవాలంటే అతడిని జట్టులోకి తీసుకోండి’




### బీసీసీఐ సెలక్టర్లకు అశ్విన్ కీలక సూచన

దక్షిణాఫ్రికా, జింబాబ్వే వేదికలగా జరగనున్న వన్డే ప్రపంచకప్-2026 కోసం టీమిండియా తమ సన్నహకాలను ప్రారంభించింది. ఈ మెగా టోర్నీ కోసం పటిష్టమైన జట్టును సిద్ధం చేయాలని బీసీసీఐ భావిస్తోంది. ఈ నేపథ్యంలో భారత దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సెలక్టర్లకు కీలక సూచనలు చేశాడు.దవెటరన్ పేసర్ భువనేశ్వర్ కుమార్‌ను వరల్డ్‌కప్‌కు ఎంపిక చేయాలని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. భువనేశ్వర్ గత నాలుగేళ్లగా జాతీయ జట్టుకు దూరంగా ఉన్నాడు. ఈ రైట్ ఆర్మ్ పేసర్ ప్రస్తుతం ఐపీఎల్‌తో పాటు దేశవాళీ టీ20 క్రికెట్ లీగ్స్‌లో మాత్రమే ఆడుతున్నాడు. అయితే భువీలో ఏ మాత్రం జోరు తగ్గలేదు. ఫిట్‌గా ఉండి తన స్వింగ్ బౌలింగ్‌తో ప్రత్యర్థులను ముప్పుతిప్పలు పెడుతున్నాడు. వరుసగా రెండు ఐపీఎల్ సీజన్లలోనూ ఆర్సీబీ తరఫున అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. దీంతో అతడిని తిరిగి జట్టులోకి తీసుకోవాలని చాలా మంది మాజీలు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే అశ్విన్ కూడా భువీ తిరిగి పునరాగమనం చేస్తే చూడాలని ఉందని అన్నాడు. “భువనేశ్వర్ కుమార్ రీఎంట్రీ గురుంచి సెలక్షన్ కమిటీ ఆలోచించాలి. ప్రస్తుతం భారత జట్టు ఫాస్ట్ బౌలింగ్ విభాగం అంత పటిష్టంగా లేదు. కాబట్టి జట్టుకు భువీ అవసరముందని అనిపిస్తోంది. అయితే మహ్మద్ షమీని జట్టులోకి తీసుకోవాలని కొంతమంది సలహా ఇస్తున్నారు. కానీ షమీకి, భువీకి ఒక తేడా ఉంది. భువనేశ్వర్ వరుసగా రెండు సీజన్ల పాటు ఐపీఎల్ ఆడినప్పటికి పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడు. కానీ షమీ మాత్రం ఫిట్‌నెస్ పరంగా కాస్త ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. అంతేకాకుండా భువనేశ్వర్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఆర్సీబీ వరుసగా రెండు టైటిల్స్ గెలవడంలో అతడు కీలక పాత్ర పోషించాడు. అయితే వెంటనే అతడిని జట్టులోకి తీసుకోమని నేను చెప్పడం లేదు. కానీ ఓ అవకాశమిచ్చి ఇచ్చి చూడండి.

Printed , Published and Owned by POLAGONI ALIVELU, and Printed at Smilys Online, 6-7-48, Vanasthalipuram, Shopping Complex, Rangareddy-500070. Telangana State and Published from 17-10-25, Plot No.H.No. 4-136/12, Turkayamjal Journalist Colony, Rangareddy501510, Telangana State. Editor: POLAGONI ALIVELU. PRGI No. TGTEL/25/A3190. Phone No: +91 7989151815